ప్రజాశక్తి

శుక్రవారం 2 మే 2025 | 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

చీరాల రాజకీయం..

రసకందాయకం.!

- క్యాంపు నుంచి వెనక్కి వచ్చిన టిడిపి మద్దతు కౌన్సిలర్లు
- పింఛన్ల పంపిణీలో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య, ఛైర్మన్ జంజనం

పింఛన్ పంపిణీ చేస్తున్న ఛైర్మన్ జంజనం, ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావుపై టిడిపి మద్దతు కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం అనేక మలుపులు తిరుగుతోంది. ఈ నెల 14న అవిశ్వాసంపై ఓటింగ్ జరగనున్న నేపథ్యంలో టిడిపి కౌన్సిలర్లు క్యాంపులో ఉన్న సమయంలో అనూహ్యంగా ఛైర్మన్ జంజనం టిడిపిలో చేరారు. అవిశ్వాసం నెగ్గేందుకు 23 సంఖ్యాబలం అవసరం అయిన క్రమంలో టిడిపి మద్దతు కౌన్సిలర్లు ఎమ్మెల్యే కొండయ్య అండతో తమ బలం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందులో భాగంగా కొందరు కౌన్సిలర్లను వారివారి కుటుంబసభ్యులతో కలిసి విహారయాత్రలకు పంపారు. మిగతా వారు కూడా పనులు చక్కబెట్టుకొని క్యాంపునకు వెళ్లాల్సి ఉంది. ఛైర్మన్ జంజనం పదవిని కాపాడే ప్రయత్నాల్లో వైసిపి నేతలు, కౌన్సిలర్లు ఉన్నారు. అవిశ్వాస తీర్మానం విషయంలో ఎవరి ఎత్తుగడల్లో వారున్న క్రమంలో దానిని ఎదుర్కోవలసిన ఛైర్మన్ జంజనం గుట్టుగా ఒక్కరే రాజధానికి వెళ్లి అక్కడ టిడిపి రాష్ట్ర నేతలు, ఎమ్మెల్యే కొండయ్య సమక్షంలో టిడిపిలో చేరిపోయారు. దీంతో చీరాల మున్సిపల్ కౌన్సిల్‌లో టిడిపి, వైసిపి తరపున కౌన్సిలర్లుగా ఉన్న వారు ఏమి జరుగుతుందో అర్థం కాని అయోమయ స్థితిలో ▶ 2లో

చీరాలలో మేడే ర్యాలీలో సందడి

సంబరమే..

ఘనంగా మేడే వేడుకలు

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వామపక్షాలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. కొన్ని చోట్ల కార్మికులు డప్పులతో సందడి చేస్తూ.. ప్రదర్శన నిర్వహించారు. మరికొన్ని చోట్ల ఆటోలతో ర్యాలీ చేపట్టారు. ఇంకొన్ని చోట్ల మహిళలు ఎర్రజెండాలతో ఎర్రచీరలు ధరించి.. ర్యాలీలో పాల్గొనటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

▶ లోపల పేజీల్లో

కనిగిరిలో ర్యాలీ

చీమకుర్తిలో ర్యాలీ

పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి స్వామి

పేదలకు అండగా ఉండటమే లక్ష్యం

▲ 2వ పేజీ

ఆ పాప ఏమైంది.?

- మూడేళ్ల 'ఐశ్వర్య' అదృశ్యం
- నాయనమ్మపైనే అనుమానాలు

▲ 3వ పేజీ

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

పెన్షన్ నగదును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం పేరంగుడిపల్లిలో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు. ప్రతి నెల 1వ తేదీన ఇంటి వద్దకే లబ్ధిదారులకు పెన్షన్ నగదు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంపుదల చేసి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నంబల వెంకటేశ్వర్లు, జిల్లా గొర్రెల సహకార సంఘం డైరెక్టర్ నంబుల కొండయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పొదిలి: ఉప్పలపాడు పంచాయతీలో గుంటూరి వెంకటేశ్వర్లు మృతి చెందడంతో ఆయన భార్య గుంటూరి సుశీలకు స్పౌస్ పెన్షన్ రూ.4 వేలను గురువారం నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవా గోపి, సర్పంచ్ గుంటూరి ఏసోబు, పంచాయతీ సెక్రటరీ, మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ ముల్లా యస్థాన్ పాల్గొన్నారు.

చీరాల రాజకీయం.. రసకందాయకం..

(మొదటిపేజీ తరువాయి)

ఉండిపోయారు. క్యాంపులో ఉన్న టిడిపి మద్దతు కౌన్సిలర్లు గురువారం వెనక్కి వచ్చారు. చీరాల మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో.. కౌన్సిలర్లు క్యాంపు రాజకీయాల్లో భాగంగా కుటుంబసభ్యులతో విహారయాత్రలకు వెళ్లారు. ఇప్పటికే దీనికి రూ.లక్షల్లో ఖర్చయింది. అవిశ్వాస తీర్మానం, ఆ తరువాత నూతన చైర్మన్ ఎన్నిక వరకు దాదాపు నెల రోజుల పాటు క్యాంపు రాజకీయాల ఖర్చు భరించాలి. ఇదంతా లేకుండా వైసిపికి చెందిన చైర్మన్‌ను టిడిపిలో చేర్చుకుంటే సరిపోతుంది కదా అన్న ఆలోచన అధికారపార్టీ నేతలు చేసినట్లు తెలుస్తోంది. అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన ముందు వరకు పార్టీ మారేందుకు ఇష్టపడని చైర్మన్ జంజనం ఆ తరువాత సుముఖత వ్యక్తం చేయడంతో కండువాల మార్పిడి జరిగిపోయింది. హఠాత్తుగా చోటు చేసుకున్న ఈ పరిణామంతో అటు టిడిపి, ఇటు వైసిపి కౌన్సిలర్లు దిగ్భ్రాంతికి లోనయ్యారు. టిడిపి మద్దతు కౌన్సిలర్లు జగదీష్, యానాదిరావు మినహా మరెవరూ కూడా గురువారం పట్టణంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్న కార్యక్రమాలు వేటిలోనూ పాల్గొన్న పరిస్థితి లేదు. చీరాల నుంచి ప్రధాని సభకు వెళ్ళే జనసమీకరణ విషయమై జరిగిన సమావేశంలో కూడా టిడిపి కౌన్సిలర్లు ఎవరూ పాల్గొనలేదు. అన్ని కార్యక్రమాలలోను ఎమ్మెల్యే కొండయ్య, చైర్మన్ జంజనం కలసి పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానంపై ముందుకు ఎలా.?

అవిశ్వాస తీర్మానంపై ఈ నెల 14న ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగాల్సి ఉంది. స్థానికంగా మారిన రాజకీయాల నేపథ్యంలో ఏమి నిర్ణయం తీసుకుంటారనే విషయమై స్పష్టత లేదు. టిడిపి కౌన్సిలర్లు, చైర్మన్ పదవి ఆశించిన వారు ఎమ్మెల్యే కొండయ్య ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న విషయమై తర్జనభర్జన పడుతున్నారు. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరుగుతుందా.. జరిగితే ఆ రోజు తీర్మానం వీగిపోయేలా చేస్తారా.? లేక చైర్మన్‌ను దింపుతారా.? అనే విషయంపై ఎమ్మెల్యే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు.? అని టిడిపి కౌన్సిలర్లు వేచి చూస్తున్నారు. ఒంగోలు నగరపాలక సంస్థలో అనుసరించిన ఫార్మూలానే చీరాలలో కూడా అమలుచేస్తారని మార్పులు ఏమి ఉండకపోవచ్చని భావిస్తున్నారు. ఈ కారణంగా ప్రస్తుతం చోటు చేసుకున్న పరిణామాలతో వైసిపి నుంచి టిడిపిలో చేరి చైర్మన్ పీఠంపై ఆశలు పెట్టుకున్న కౌన్సిలర్ల ఆశలు అడియాశలయినట్లుగానే భావిస్తున్నారు.

కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కందుల

ప్రజాశక్తి-పొదిలి

కేజీబీవీ అనుబంధ కళాశాలు బాలికల ఉన్నత విద్యకు ఎంతో ఉపయోగపడుతుందని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలం జువ్వలేరు గ్రామం వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో దానికి అనుబంధంగా నూతన జూనియర్ కాలేజి భవన నిర్మాణానికి సాయంత్రం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు కోటి 49 లక్షలతో నిర్మాణం చేయనున్న ఈ కళాశాల ద్వారా కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో బాలిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ముందుగా పెద్ద బస్టాండ్ సెంటర్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుత్తా శోభన్ బాబు, ఎఈవో ఎం.శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ కేఎల్ఎన్ నారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంసా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ గీత, వరికుంట్ల అనిల్ పండు, ఆవులూరి యలమంద, తానికొండ వెంకట్రావు, మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుర్దుష్, సామంతపూడి నాగేశ్వరరావు, వీరిశెట్టి సురేష తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు: యువత ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం కనిగిరి పట్టణంలోని స్థానిక అమరావతి గ్రౌండ్స్ టీడీపీ కార్యాలయంలో సీడప్ స్కిల్ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్, కంప్యూటర్ శిక్షణ ఉపాధికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా పూర్తి వివరాలు కొరకు 9063678906, 9063678907 ఈ నంబర్లను సంప్రదించాలని సీడప్ స్కిల్ కాలేజీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్, సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,మువ్వా రంగ, కూడలి రోశయ్య, పెన్నా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైవీ సుబ్బారెడ్డి పుట్టిన రోజు వేడుకలు

పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-మర్రిపూడి: ఒంగోలు పార్లమెంట్ మాజీ సభ్యులు, ప్రస్తుత వైసిపి రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మరియు పల్లెర్ల నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం మండల వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తంగెళ్ల గ్రామంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇనుకొల్లు సుబ్బారెడ్డి, బోదా రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, మాకినేనీ వెంకట్రావు, కూనంనేని తిరుపతి స్వామి మాకినేని రమణయ్య, చెన్నప నాయుడు, గంగిరెడ్డి రమణారెడ్డి, పులిచర్ల రామిరెడ్డి, కదిరి భాస్కరరావు, ఇనుకొల్లు మాదిరెడ్డి, యాళ్ల హనుమంతరావు, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రం మర్రిపూడి రామాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఇనుకొల్లు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లకి బసిరెడ్డి, ఇనుకొల్లు వెంకటేశ్వర రెడ్డి, పూనూరు బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE
(SENIOR DIVISION) AVANIGADDA
O.S.NO: 2/2024

Between:
Chikatimarla Naga Annapurna...Plaintiff
And
Garikapati Sri Devi and others
....Defendants

NOTICE

To
Garikaoatu Sri Krishna, S/o. Nageswara Rao D.No: 32-254/10, Ongole Road
Opp: Ram Nagar Colony
Addanki - 523 201, Bapatla Dist.,

Please take notice that the plaintiff was filed above suit against you and others and the same stands posted to 06-05-2025 for your appearance on that day at 10-30 a.m., either to person or through an advocate failing which the matter will be heard and determined in your absence.

(By order of this Hon'ble Court)

Vijayawada
Dt: 30-04-2025

Advocate for Plaintiff
P.L.PRABHAKAR, M.A., L.L.B.,
Akula Sandhya
Advocates, Vijayawada
Cell No: 944 013 8181, 944 123 9699

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET
DISPUTE. No. 28 /2018

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager,
...Disputant
AND
Vadlamudi Uma Devi **& Others**
...Opponents

Notice to Opponents 1 TO 5

1.Vadlamudi Uma Devi,W/o Vadla mudi Hari Krishna,Aged about 35 yrs,D.No 19-224, 2nd Ward Near Bramham gari temple, Bitra vari street, CHILAKALURI PET, Guntur(dt). (Opponent-1)
2.Vadlamudi Hari Krishna,S/o Koteswara Rao,Aged about 38yrs D.No.19-224,2nd Ward Near Bramham gari temple, Bitra vari street, CHILAKALURIPET, Guntur (dt). (Opponent-2)
3.Kagithala Jhon, S/o Sundara Rao,Aged about 52 yrs, D.No 12-436, Sinivas colony 1st lane, CHILAKA LURIPET, Guntur(dt). (Opponent-3)
4.Vadlamudi Naga Malleswara Rao,S/o Kumara Swamy,Aged about 53 yrs D.no 4-7-66, 13th Ward S.N.P colony, Bapatla, Guntur(dt). (Opponent-4) 5.Mallela Rama Rao S/o Venkateswara Rao,Aged about 38yrs, D.no 8-38/21, Chinchala donka, Piduguralla, Guntur(dt). (Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 24-05-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasarao pet Palnadu District.On **24-05-2025** at **10-30** A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date:24-05-2025
J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

చట్టాలపై కార్మికులకు అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి-కనిగిరి

కార్మికుల శ్రేయస్సు కోసం, చట్టాలపై కార్మికులకు అవగాహన ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ, కార్మిక శాఖ, గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రసంగిస్తూ కార్మికు హక్కుల పరిరక్షణ, ప్రయోజనాలు, పథకాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు తెచ్చిందని, చట్టాలు, శాసనాలపై కార్మికులకు అవగాహన ఉండాలని సూచించారు. కార్మిక చట్టాలపై శ్రామికులు చైతన్య వంతులైతేనే వారికి ఉన్న హక్కులు, ప్రయోజనాలను పొందగలుగుతారన్నారు. చట్టాలు, శాసనాలు, పరిహారం పొందడం, ఇ-నామినేషన్, ఇ-శ్రమ్ కార్డు, పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టాల గురించి కార్మికులు సమగ్రంగా తెలుసుకోవాలని కోరారు. ఇ-శ్రమ్ కార్డును, లేబర్ కార్డును ప్రతి కార్మికుడు తీసుకోవాలని, అప్పుడే వివిధ పథకాలు, బీమా వర్తిస్తుందని, లేబర్ కార్డు లేకపోతే పనికి కూడా అర్హత ఉండదని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బారాయుడు తెలిపారు. అసంఘటిత కార్మికుల చట్టాలు, హక్కులు మరియు అందుబాటులో ఉన్న సామాజిక భద్రతా పథకాల గురించి అవగాహన పెంచడంపై వారం రోజులుపాటు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్ మహమ్మద్ మాట్లాడుతూ కార్మికులకు హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని, వాటిని సమన్వయం చేసుకొని పని చేయాల్సిన అవసరముందన్నారు. కార్మికులకు ఎలాంటి న్యాయ సహాయం అవసరమైన కనిగిరి కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తెనాలి ఒకటవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 189/2022
in O.S. No. 356/2015

బిట్వీన్ :
కూరపాటి బాలస్వామి ... పిటీషనర్ / డిహెచ్ఆర్
అండ్
పెరికెల రాజేంద్ర ... రెస్పాండెంట్ / జెడిఆర్

పెరికెల రాజేంద్ర, తండ్రి : పెరికెల దానియేలు (లేటు), వయస్సు 34 సం॥లు, వృత్తి రైల్వే గ్యాంగ్‌మెన్ (Track maintainer), సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయి, పి.వే ఆఫీసు, ఇంజినీరింగ్ సెక్షన్, తెనాలి రైల్వే స్టేషన్, R/o మాలపల్లి, వలివేరు గ్రామం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు గల ఈ.పి.లో రెస్పాండెంట్ / జెడిఆర్ అయిన మీకు ఎన్నిమార్లు కోర్టు మరియు పోస్టు ద్వారా అనేక మార్లు ఈ.పి. నోటీసులు పంపిననూ మీరు నోటీసులు తీసుకోకుండా దాట వేస్తున్నందున పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని శ్రీ కోర్టువారు ఆర్డరు వేసియున్నందున మీకు కోర్టు ఎదుట మీ యొక్క హాజరు నిమిత్తం ది. 23-6-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. కావున సదరు వాయిదాతేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది : 23-6-2025

కూరపాటి కిషోర్‌బాబు,
పిటీషనర్/ డిహెచ్ఆర్ తరపు న్యాయవాది
గుంటూరు. సెల్ : 9182229793.

ప్రజాశక్తి
3
శుక్రవారం 2 మే 2025

ఆ పాప ఏమైంది..?

- మూడేళ్ల ఐశ్వర్య అదృశ్యం
- నాయనమ్మపైనే అనుమానాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మూడేళ్ల పాప అదృశ్యమైన ఘటన గురువారం వెలుగు చూసింది. ఈ ఘటన శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ పరిధిలోని బాలిరెడ్డి నగర్‌లో చోటు చేసుకుంది. మూడేళ్ల ఐశ్వర్య కనిపించక పోవడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందిన వివరాల ప్రకారం..

పాత శింగరాయకొండ పంచాయతీలోని బాలిరెడ్డి నగర్‌కు చెందిన చిలకూరి హరికష్ణ శిరీషా దంపతుల కుమార్తె ఐశ్వర్యను బుధవారం నాయనమ్మ రాజేశ్వరి వద్ద ఉంచి భార్యాభర్తలు కూలి పనులకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి ఐశ్వర్య కనిపించలేదు. దీంతో పాప ఎక్కడా అని నాయనమ్మను ప్రశ్నించారు. ఆమె రకరకాలుగా సమాధానం చెప్పింది. దీంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ బి.మహేంద్ర కేసు నమోదు చేసి సిసి కెమెరాలు పరిశీలించారు. సిసి పుటేజీలో ఐశ్వర్యను ఆమె నాయనమ్మ ఓ యువకుడికి అప్పగించినట్లు నమోదై ఉంది. గురుతెలియని వ్యక్తి ఐశ్వర్యను బస్టాండ్ వద్ద నుంచి రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు గుర్తించారు. పాప విషయం గురించి రాజేశ్వరిని గట్టించి ప్రశ్నించగా ఒకసారి గుర్తు తెలియని తీసుకెళ్లాడని, మరో సారి తానే అమ్మేశానని రకరకాలుగా చెబు తోంది. ఈ ఘటనపై పోలీసులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పాప కోసం కావలి, కందుకూరు, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం వలేటివారి పాలెం ప్రాంతాలలో ఎస్‌ఐ మహేంద్ర ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గాలింపు చర్యలు ప్రారంభించారు. కుమార్తె ఐశ్వర్య అదశ్యం కావడంతో తల్లి శిరీషా ఉదయం నుంచి సాయంత్రం వరకూ పోలీస్ స్టేషన్ వద్దే కూర్చొని బోరునా విలపించింది.

ఐశ్వర్యను తీసుకెళ్తున్న గుర్తుతెలియని, ప్రక్కన రాజేశ్వరి సిసి పుటేజీలో నమోదైన దృశ్యం

ఐశ్వర్య (ఫైల్)

టిడిపితోనే మత్స్యకారులకు అండ : మంత్రి

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి మత్స్యకారులకు ఎప్పుడూ అండగానే ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మండల పరిధిలోని ఊళ్ల పాలెం తీరం వద్ద బీచ్ అభివద్ధి పనుల్లో భాగంగా రూ. 20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాకల వద్ద సముద్రం తీరాన్ని అభివృద్ధి చేసిన తరహాలోనే ఊళ్ల పాలెం వద్ద అభివద్ధి చేస్తామని తెలిపారు. ఊళ్లపాలెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తామని తెలిపారు. తాగునీటి విషయంలో గ్రామంలో సమస్య లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఒ గొట్టిపాటి వెంకట నాయుడు , మత్స్యశాఖ అధికారి వర్షిణి , కోట శ్రీహరి, ఎంపిడిఒ జయమణి, బాయిరెడ్డి, మురళి, బాలాజీ, నూతలపాటి చైతన్య పాల్గొన్నారు.

హాస్టల్ అభివృద్ధి పనులు పరిశీలన..

శింగరాయకొండ కందుకూరు రోడ్డులోని ఎస్‌సి బాలుర హాస్టల్‌లో రూ.40 లక్షల తో చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి స్వామి పురిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు లేక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పనుల నాణ్యాతా ప్రమాణాల విషయంలో రాజీ పడవద్దని సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మీనాయక్‌కు సూచించారు.

మందలపు గాంధీ చౌదరికి పరామర్శ

పిబి ఛానల్ చైర్మన్ మందలపు గాంధీచౌదరిని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పరామర్శించారు. గాంధీ చౌదరి మాతృమూర్తి ఇటీవల మరణించారు. అందులో భాగంగా మంత్రి కలికివాయ గ్రామం వెళ్లి గాంధీ చౌదరి పరామర్శించారు. మంత్రి వెంట గనిపినేని రవిచౌదరి, గుల్ల వెంకటేష్‌చౌదరి, ప్రేముల బాబూరావు ఉన్నారు.

రహదారిని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి

క్రీడా దుస్తులు అందజేస్తున్న దాతలు

క్రీడా దుస్తులు అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రకాశం జిల్లా బీచ్ మహిళా కబడ్డీ జట్టుకు మండల పరిధిలోని పాకల పోతయ్య గారి పాలెం గ్రామస్తులు క్రీడా దుస్తులను అందజేసినట్లు కోచ్ పి హజరత్తయ్య గురువారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మహిళా కబడ్డీ జట్టు విజయం సాధించాలని ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా. భాస్కరరావు కార్యదర్శి వై.ప్నుర్ణ చంద్రరావు ఆకాంక్షించారు. ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చీఫ్ ఫ్యాట్రన్ డాక్టర్ నల్లూరి. సుబ్బారావు దుస్తులను బహుకరించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ప్రయాణ ఖర్చులు సమకూర్చారు. ఈ కార్యరకమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులడు గడ్డం శ్రీనివాసరావు, పోతయ్య గారి పాలెం గ్రామ కాపులు వి.మురళి, కె. నరసింహారావు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ జట్టుకు కోచ్ గా పి. హజరత్తయ్య, మేనేజర్ గా ఎ. రవి కిరణ్ వ్యవహరించనున్నారు. కబడ్డీ జట్టులో సభ్యులు వి.అర్చన, కె.భూమిక, కె.సౌమ్య, కె.సిపోరా, కె.త్రిగుణ (పాకల), ఎ.సాయిలత(చీమకుర్తి) ఉన్నారు.

కోటా శ్రీహరిని సన్మానిస్తున్న మంత్రి స్వామి

కోటా శ్రీహరికి సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ కోటా శ్రీహరి సేవలు మరువలేనివని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శ్రీహరి గురువారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ శ్రీహరి పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీరింగ్‌గా కొండేపి నియోజకవర్గం లోని దాదాపు 25 సంవత్సరాలుగా పనిచేసే ఈ ప్రాంత అభివద్ధికి ఎంతో కషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.జయమణి, తహశీల్దారు టి.రవి, బ్రహ్మయ్య, కె.వెంకటసుబ్బారావు, షేక్ సంధాని బాషా పాల్గొన్నారు.

ఘనంగా 'వైవి' జన్మదిన వేడుకలు

చీమకుర్తి : రాజ్యసభ సభ్యులు వైవి. సుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుకలను కౌన్సిలర్ పాడిబండ్ల గంగయ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ దివ్య , ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జె.ఆంజనేయులు, మల్లవరపు సాయి, పాటిబండ్ల రవి, పాటిబండ్ల యువరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం నిర్వహిస్తున్న పాటిబండ్ల గంగయ్య

వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఇటీవల హత్యకు గురైన నాగులుప్పలపాడు మండలం, అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి, టిడిపి బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను బాపట్ల ఎంపీ తేనేటి కష్ణప్రసాదు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ గురువారం పరామర్శించారు. తొలుత వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు నివాళుర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ కుమార్, ఈదర వెంకట కష్ణారావు, మండవ జయంత్ బాబు, ఇంటూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

వీరయ్య చౌదరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి : ఎంఇఒ

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు శుక్రవారం నుంచి దరఖాస్తు చేసుకోవచ్చునని ఎంఇఒ టి. పద్మావతి తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యాసంవత్సరంలో ఒకటో తరగతిలో విద్యార్థులు చేరేందుకు మండలంలో మొత్తం ఆరు ప్రైవేటు స్కూల్స్‌ను గుర్తించినట్లు తెలిపారు. వాటిలో 25 శాతం సీట్లకు ఉచితంగా అడ్మిషన్లు పొందవచ్చని తెలియజేశారు. ఉచిత ప్రవేశాలకు విద్యాహక్కుచట్టం ప్రకారం మూడు కిలోమీటర్లలో పరిధిలోని విద్యార్థులు అర్హులని తెలిపారు. 2/6/2019 నుంచి 31/5/2020 మధ్యలో జన్మించిన వారు అర్హులని తెలిపారు.అనాథ పిల్లలు, హెచ్‌ఐవి బాధితులు, వికలాంగ పిల్లలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ మైనారిటీ కులాలకు చెందిన ఉచిత ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఇఒ తెలిపారు. దరఖాస్తు చేసుకొనేందుకు తల్లిదండ్రులు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు తదితర వంటివి గుర్తింపు కార్డులుగా సరిపోతాయని తెలిపారు. సచి వాలయం, ఇంటర్నెట్ మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంఇఒ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ తెలిపారు.

కొండపి: ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఇఒలు సురేఖ, రామారావు తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఒకటవ తరగతికి 5 ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం ఉచిత అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలకు మూడు కిలోమీటర్ల పరిధిలో విద్యార్థులు ఒకటవ తరగతిలో ఉచితంగా ప్రవేశాలు పొందవచ్చునన్నారు. జూన్ 2 2019, నుంచి మే 31,2020 మధ్య జన్మించి ఐదు సంవత్సరాల వయసు నిండిన వారు అర్హులని తెలిపారు. శుక్రవారం నుంచి ఈనెల 15లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న కృష్ణబాబు

ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత
రాష్ట్ర చీఫ్ పిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఎన్‌టిఆర్ భరోసా పింఛను ఓ సామాజిక భద్రత అని రాష్ట్రస్పెషల్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎపి వైద్య ఆరోగ్య శాఖ రీజనల్ స్పెషల్ ఆఫీసర్ ఎంటి. కృష్ణబాబు , జిల్లా కలెక్టరు తమీమ్ అన్సారియా తెలిపారు. మండల పరిధిలోని కొత్తకోటలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు గురువారం పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు గురించి ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు ఎన్‌డి సి సర్వే, సంచార వైద్య వాహనం, స్థానిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ స్థితిగతులు, గ్రామంలో అభివద్ధి కార్యక్రమాలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ భరోసా పింఛను పథకం కుటుంబ ఆర్థిక అవసరాలకు ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ లక్ష్మిప్రసన్న ,డిఆర్‌డిఎ పీడీ నారాయణ, ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మ , డిఎంహెచ్‌ఒ వెంకటేశ్వర్లు ,ఎంపిడిఒ మహలక్ష్మి, ఎపిఎం నరేంద్రకుమార్, టిడిపి నాయకులు అడకా స్వాములు, కాకర్ల లక్ష్మి వరప్రసాదు,గుమ్మడి సాయిబాబా, ఆంజనేయులు ,కిరణ్ ఎంపిటిసి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచి దారా కిరణ్మయి

పంచాయతీ కార్మికుల వేతనం పెంపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు సర్పంచ్ దార కిరణ్మయి చెన్నయ్య మాట్లాడుతూ కార్మికుల శ్రమ లేనిదే ఏ వస్తువులు తయారు కాదని, అటువంటి కార్మికుల శ్రమకు విలువ ఇవ్వాలని అన్నారు. మేడే సందర్భంగా పంచాయితీ కార్మికుల జీతాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేసి పాదచారుల దాహార్తి తీర్చారు. మేడే జెండా ఆవిష్కరణలో ఉప సర్పంచ్ బుర్లే రాంప్రసాద్, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్‌కుమార్, సీతా మహాలక్ష్మి, నాగేశ్వరరావు, రమాదేవి, నాగమల్లేశ్వరరావు, అహారోను, గుంటూరు దానియేలు, మోషే, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముప్పవరంలో మేడే కేక్ కట్ చేస్తున్న బత్తుల వీరనారాయణ

శ్రమజీవుల పండుగ మేడే

ప్రజాశక్తి - పంగులూరు

అందరూ శ్రమించాలి, ఆ శ్రమ ఫలితాలు అందరికీ దక్కాలి. శ్రమ ఉన్నచోటే అభివృద్ధి ఉంటుంది. అలాంటి శ్రమజీవులందరినీ ఐక్యం చేసిందే మే డే అని నాగాలాండ్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బత్తుల వీరనారాయణ అన్నారు. విశ్వకర్మ సిద్ధు సేవా ట్రస్టు వ్యవస్థాపకులు సిద్ధు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ముప్పవరంలో జరిగిన మేడే వేడుకల్లో మాట్లాడారు. ఈ సందర్భంగా మే డే కేక్ కట్ చేశారు. అనంతరం ఉచితంగా మజ్జిగ సరఫరా చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాయిని శేషగిరి, తెలుగుదేశం నాయకుడు గరిమిడి జగన్ మోహనరావు, శర్మ, శివ, వెంకట్రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు సిహెచ్ బాపయ్య

ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ పోరాటం

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందని యుటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మేడే సందర్భంగా యర్రగళ్ల శ్రీనివాసరావు యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎండి హుస్సేన్, గౌరవాధ్యక్షులు సిహెచ్ గణేష్‌రావు, జెవివి నాయకులు డి హరిబాబు, జిల్లా కౌన్సిలర్ అబుల్ మాలిక్, పిఈటి వై సుబ్రహ్మణ్యం, కార్మిక సంఘ నాయకులు డి సాంబశివరావు, కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - కారంచేడు

స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు నాలుగో రోజు జరిగాయి. 16 మంది విద్యార్థులకు కథలు చెప్పటం, అందులో నీతిని తెలుసుకోవడం వివరించారు. అనంతరం పరుగు పోటీలు జరిగాయి. గెలుపొందిన వారికి శిక్షణ ముగింపు వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు గ్రంథ పాలకుడు ఎం నాగయ్య తెలిపారు.

మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

తోకలవానిపాలెం సర్పంచి టి కృష్ణమోహన్

మార్టూరులో జెండా ఆవిష్కరిస్తున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి - బాపట్ల

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. మే డే సందర్భంగా స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. మేడే ఆవశ్యకతను వివరించారు. పోరాటాలతో సాధించుకున్న హక్కులు ప్రస్తుతం అధికారంలో ప్రభుత్వాలు హరిస్తున్నాయని అన్నారు. 8గంటల పని దినం లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సాఫ్ట్ వేర్ రంగంలో పనిగంటల పరిమితి లేకుండా పోయిందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్, సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, కె రవి కిరణ్, తిరుమలరెడ్డి, ఆర్టీసీ కుమార్, యోగానంద్, కె నాగేశ్వరరావు పాల్గొన్నారు. మే డే సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలి నిర్వహించారు. ఆటో యూనియన్ సిఐటియు జెండాను సీఐ ఆర్ రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, ప్రజానీకం పాల్గొనాలని కోరారు. పట్టణంలోని వివిధ సెంటర్లలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తిరుమలరెడ్డి, కుమార్, లక్ష్మణరావు, కోటేశ్వరరావు, భాస్కరరావు, నాగేశ్వరరావు, రవి కిరణ్, సాంబు, శ్రీనివాసులు, కె శరత్, గోపి, బుచ్చిరాజు, శ్రీనివాసరావు, బ్రహ్మం, అంజి, గోపి, శీను, వలి, నాగబాబు పాల్గొన్నారు. మండలంలోని కుక్కలవారిపాలెంలో మే డే సందర్భంగా గంపాల వెంకటేశ్వర్లు స్మారక స్థూపం వద్ద మేడే జెండాను సిపిఎం నాయకులు, సానుభూతిపరులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భాస్కరరావు, బి కొండయ్య, శ్యామల రామకృష్ణ, కోట వెంకటేశ్వరరెడ్డి, తిరుమలరెడ్డి, లక్ష్మణ పాల్గొన్నారు.

చీరాల : పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలమని, లేబర్ కోడ్స్ రద్దు కోసం మే డే స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బాబురావు, ఎం వసంతరావు అన్నారు. మేడే సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించారు. సిఐటియు అనుబంధ యూనియన్ల జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్‌విఎస్ రామిరెడ్డి, పి కాలేషా, వై సింగయ్య, క్రాంతి, సాగరు, ఇమ్మానుయేలు, శామ్యూల్, దరి ఆంజనేయులు, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొల్లూరు : మే డే సందర్భంగా ఎర్రజెండాను మండలంలోని తోకలవానిపాలెంలో సర్పంచి టి కృష్ణమోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ ఆఫీసర్ మేడికొండ అనిల్ కుమార్, ఐద్వా జిల్లా నాయకురాలు టి సుభాషిణి, సిపిఎం నాయకులు వి రమేష్ దాసు, నెహ్రూ పాల్గొన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో వేములపల్లి వెంకటరామయ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంతగాని నాగమల్లేశ్వరరావు, బొనిగల సుబ్బారావు, తోడేటి సురేష్, పిల్లి మరియారావు, వి నాగేశ్వరరావు, గోవింద్, రాజు, రాజేష్, శ్రీను, జ్యోతి, నలిని పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు. మేడే జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, రాజశేఖర్, బొడెంపూడి సూరిబాబు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మండలంలో చెరుకుపల్లి, గుళ్ళపల్లి, రాంబోట్లవారి పాలెం, కనగాల గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు మండల కన్వీనర్ ఏ నారాయణరెడ్డి మేడే జెండా ఆవిష్కరించారు.

మెదరమెట్ల : మండలంలోని రావినూతల గ్రామంలో పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో మేడే జెండా ఎగరవేశారు. మేదరమెట్లలో రిక్షా యూనియన్, ఎస్టీ కాలనీలో జండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బాధ్యులు ఎం ఆంజనేయులు, సిఐటియు బాధ్యులు వై రవీంద్రబాబు, అప్పికట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వేమూరు : మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ అన్నారు. మేడే సందర్భంగా చూండూరులో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె శ్రీమన్నారాయణ, ప్రజా సంఘాల నాయకులు డి గోపి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న నారాయణరెడ్డి

జెండా ఆవిష్కరిస్తున్న ఎం ఆంజనేయులు

వేమూరులో మేడే జెండా ఆవిష్కరిస్తున్న టి కృష్ణమోహన్

షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల వేతన బకాయి అందజేత

ప్రజాశ - వేమూరు

మండలంలోని జంపని గ్రామంలోని ఎన్‌విఆర్ షుగర్ ఫ్యాక్టరీకి చెందిన 12 మంది ఉద్యోగులకు వేతన బకాయిలు, పిఎఫ్ నిధి రూ.37.72 లక్షల విలువైన చెక్కులను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తన క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ మూతపడినప్పటికీ నిరుద్యోగ యువత, రైతు కూలీలకు ఉపయోగపడే విధంగా మరొక కర్మాగారాన్ని ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రితో సంప్రదించినట్లు చెప్పారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఉండగా ఉద్యోగుల వీఆర్ఎస్‌కు ఆమోదం తెలపడంతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.200 కోట్ల నిధులు సమకూర్చినట్లు తెలిపారు. అనంతరం ఆ నిధులు జగన్ ప్రభుత్వం వాడుకుని, కంటి తుడుపు చర్యగా కొద్ది నిధులు అందించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మిగతా వారికి సంబంధించిన బకాయిలు త్వరలో అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో లిక్విడేటర్ చంద్రకుమార్, ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు.

జీతాల బకాయి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

చలివేంద్రం ప్రారంభించిన ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని చల్లారెడ్డిపాలెం వద్ద బాటసారుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంఎల్ఎ కొండయ్య గురువారం ప్రారంభించారు. ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి చల్లారెడ్డిపాలెం అధ్యక్షులు కీర్తి పూర్ణ, కీర్తి వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ వేమూరి రామ్మోహనరావు పాల్గొన్నారు.

చల్లారెడ్డిపాలెంలో చలివేంద్రం ప్రారంభిస్తున్న కొండయ్య

పెన్షన్ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

అర్హులందరికీ పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన పెన్షన్ పంపిణీలో భాగంగా గురువారం ఆయన నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పింఛన్ పంపిణీ చేశారు. పట్టణంలోని 29, 3వ వార్డులో పెన్షన్ పంపిణీలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావుతో కలిసి పెన్షన్లు అందజేసి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం టిడిపి ప్రభుత్వం అర్హులైన పెన్షన్ లబ్ధిదారులందరికీ రూ.4వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అవార్డులో ఏర్పాటు చేసిన తెలుగుదేశం జెండా ఆవిష్కరించారు. ఆయన వెంట కమిషనర్ అబ్దుల్ రషీద్, డిఈ రఘురాం, మెప్మా సీఎంఎం డిసిహెచ్ కొండయ్య, పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, వల్లెపు వేణు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

ఘనంగా మేడే వేడుకలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సుందరయ్య భవన్‌లో సిపిఎం జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అతి తక్కువ వేతనాలతో పని చేయడం, పని భద్రత లేకపోవడం తదితర సమస్యలతో కార్మిక వర్గం నేటికీ ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు బలమైన కార్మిక ప్రతిఘటన వల్ల ఐదు సంవత్సరాలుగా అమలు కాకుండా అడ్డుకోగలిగామన్నారు. అంతరం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,పేదల ఆశాజ్యోతి, అమర వి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బి.రఘురామ్, కంకణాల రమాదేవి, పి.కల్పన సిపిఎం సీనియర్ నాయకులు గంధం నరసయ్య, జి.శేషయ్య , జి.శ్రీనివాసులు, ఎంఎల్‌వి. ప్రసాద్ రావు ఆఫీస్ కార్యదర్శి షేక్ అమీర్, కె.గురుస్వామి, జి.రవికుమార్, తిరుపతయ్య, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద..

సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పెంట్యాల కల్పన, ఎలక్ట్రిసిటీ రీజనల్ నాయకులు జివి.రాఘయ్య, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి, ఎల్‌ఐసి ఐసిఇయు నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు పారా శ్రీనివాస రావు,ఎస్ డబ్ల్యుఎఫ్ రీజనల్ అధ్యక్షుడు పి. శ్రీనివాసరావు, సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్, పోకల బ్రదర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం లో...

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం వద్ద డెస్క్ ఇన్‌ఛార్జి ఆర్.తారకరామారావు జెండా ఆవిష్కరించారు. సమన్వయ కమిటీ సభ్యుడు ఎ. బ్రహ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, సీనియర్ నాయకులు వై, సిద్ధయ్య, జాలా అంజయ్య, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాద్ రావు, బ్యూరో ఎస్‌వి. బ్రహ్మం, జర్నలిస్టు సువర్ణరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

క్రేన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..

ఒంగోలు క్రేన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక బండ్లమిట్ట వద్ద మాజీ కౌన్సిలర్ కొండూరి విశ్వసేన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు పసుపులేటి నరసింహారావు, ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, దండు అంజిరెడ్డి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో...

మేడే సందర్భంగా సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, పట్టణ అభివృద్ధి కమిటీ నాయకులు మారెళ్ళ సుబ్బారావు ,పి. భక్త సింగ్ రాజ్ , సిఐటియు నగర అధ్యక్షుడు సిహెచ్.రాంబాబు నగర నాయకులు, జి. రమేష్ , దామా శ్రీనివాసరావు, ఉదయ్ కిరణ్,ఆటో వర్కర్స్ యూనియన్ ఒంగోలు నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎల్‌ఐసి కార్యాలయం వద్ద...

ఎల్‌ఐసి కార్యాలయం వద్ద ఎఒఐ బ్రాంచి అధ్యక్షుడు తిరుపతి నాయుడు , బ్రాంచి అధ్యక్షులు కేశవరావు, గౌరవాధ్యక్షుడు కె.బాలచంద్రం యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఎస్‌బిఎం సయ్యద్ రహమాన్, ఐసియు బ్రాంచి కార్యదర్శి పారా శ్రీనివాసరావు, మురళి నాయ కులు విద్యాధర్, కోటేశ్వరరావు, ఎన్. వెంకట్రావు, సిహెచ్. రాంబాబు, బి. వెంకట్రావు, పి.ఆంజనేయులు, జి.లక్ష్మణ్, ఎ.సరోజనరావు, బి.మురళి పాల్గొన్నారు.

కర్నూలు బైపాస్ రోడ్డు వద్ద...

నగరంలోని కర్నూలు బైపాస్ రోడ్డు ఫ్లైఓవర్ వంతెన వద్ద సిఐటియు నాయకులు మడతల సుబ్బారెడ్డి జండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కార్మికులకు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి. రమేష్,భక్త సింగ్ రాజు, బత్తుల ముసలా రెడ్డి పాల్గొన్నారు..

వైసిపి జిల్లా కార్యాలయం లో....

వైసిపి జిల్లా కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం.గురవయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబు, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర రావు, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ వెంకయ్య , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజీవ్, పట్టణ అధ్యక్షుడు కటారి శంకర్ పాల్గొన్నారు.

ఒంగోలులో సుందరయ్య చిత్రపటానికి నివాళులు

చీమకుర్తి : మేడే సందర్భంగా సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే అని తెలిపారు. నేటి పాలకులు, కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్చి యజమానులకు అనుకూలంగా తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్రూట్ వెండర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు బి. వీరాంజనేయులు, పల్లాపల్లి ఆంజనేయులు, జిల్లా నాయకులు పూసపాటి వెంకటరావు, గ్రానైట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి. ఓబులేసు, వాలేశ్వరరావు, జి.అప్పలనాయుడు ,పుల్లయ్య, ప్రసాదు, మస్తాన్ ,శంకర్ రెడ్డి, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు బి. ఆంజనేయులు, నాగరాజు ,వెంకయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, నరసయ్య, గోవిందు, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఫ్రూట్ వర్కర్ యూనియన్ నాయకులు జి.ప్రసాద్, ఏడుకొండలు, ఏసుదాసు, కంకర ముఠావర్కర్ యూనియన్ నాయకులు జి.ప్రభుదాసు, అంకయ్య, వై. ప్రభుదాసు, లారీ డ్రైవర్ యూనియన్ నాయకులు యలమందారెడ్డి, ఆచారి, అశోక్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నుగ్గు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శీలం ఆదినారాయణ,రైతు సంఘం మండల కార్యదర్శి క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి రామారావు పాల్గొన్నారు.

ఒంగోలు సుందరయ్య భవన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

టంగుటూరు : మేడే సందర్భంగా టంగుటూరు గ్రామ పంచాయతీ కార్యాల యం వద్ద పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు సిహెచ్. వెంకటేశ్వర్లు జండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి. శ్రీనివాస్, వేసుపోగు మోజెస్, పంచాయతీ ఇఒ హరిబాబు, ఉపసర్పంచి మక్కెన కోటేశ్వరరావు, మద్దిరాల వెంకటరావు, పి. శ్రీనివాసరావు, ఎం. యానాది, టి.మల్లేష్ పాల్గొన్నారు. టంగుటూరు టోల్ ప్లాజా వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి. రాము, వి. మోజెస్, తిరుమల రావు, కాశీ, మల్లేష్ టోల్ ప్లాజా కార్మికులు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో సిపిఎం నాయకులు కెవి.శేషయ్య , చింతలపాలెంలో సిపిఎం నాయకులు తన్నీరు సుబ్బారావు జెండాలు ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జరుగుమల్లి మండల కన్వీనర్ వేసుపోగు మోజెస్, నాయకులు బెజవాడ శివయ్య, గుడిపూడి అంకయ్య, ఏసు, మల్లేష్, వెంకటేశ్వర్లు, ఎం.శ్రీను పాల్గొన్నారు.

కొండపి : కార్మిక లోకం సాగించిన ఐక్య పోరాటాలతో దక్కిన ఫలితానికి మేడే ప్రతి రూపం అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయ కుడు కెజి.మస్తాన్ తెలిపారు. మేడే సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్, కామేపల్లి రోడ్,జాళ్లపాలెం రోడ్డు హెచ్‌పి గ్యాస్, పవర్ ఆఫీస్ దగ్గర కార్మిక వర్గం సిఐటియు, అనుబంధ సంఘాల జండాలు ఆవిష్కరించారు.తొలుత కొండపిలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు వందనం, రూబెన్, రెడ్డమ్మ చిన్న పేతురు, కోటిరెడ్డి,శివ, జాను,కోటేశ్వరరావు, జయరామిరెడ్డి,బ్రహ్మయ్య, విజయమ్మ, శేషమ్మ,నిర్మల, శేషమ్మ,బాలకష్ణ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. మేడే సందర్భంగా స్థానిక విద్యుత్ కార్యాల యం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు కెజి. మస్తాన్, సిఐటియు మండల నాయకుడు వందనం, శివనాగబాబు, ప్రభాకర్, వెంకటరావు, కె.పాపారావు, నాయక్ పాల్గొన్నారు.

మద్దిపాడు : మేడే సందర్భంగా మండల పరిధిలోని గ్రోత్ సెంటర్, మద్దిపాడులో సిఐటియు జెండాలను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కాసిం, ఆదిలక్ష్మి, రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు, ఆటో యూనియన్ నాయకులు బేగ్, హుస్సేన్, సుభాన్, ఠాగూర్, సాయి, తిరుపతిరావు, ఆశా వర్కర్ వసంత, ఆనంద్, కోటి, రమణయ్య పాల్గొన్నారు.

శింగరాయకొండ : మేడు సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు కందుకూరు రోడ్డు వద్ద జెండాను ఎగరవేశారు. అదేవిధంగా విద్యుత్ శాఖ కార్యాలయం, సివిల్ సప్లయి గోడౌన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద సిఐటియు జెండాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టంగుటూరి రాము, సుబ్బారావు, ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం : మేడే సందర్భంగా కొత్తపట్నం బస్టాండ్ సెంటర్ ఆటో యూనియన్ నాయకుడు భాస్కరరావు జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు కె.రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ చరిత్ర 1886 అమెరికాలోని చికాగో కార్మిక తిరుగుబాటుతో మలుపు తిరిగినట్లు తెలిపారు. . బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులు హరించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడులు మార్చి కార్మికులపై అదనపు భారాన్ని మోపడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, పి.ఏడుకొండలు, మరియమ్మ, సుజాత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో ప్రదర్శన నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

ముండ్లమూరు : మండల పరిధిలోని మారెళ్ళ, శంకరాపురం, ముండ్లమూరు, రాజగోపాల్ రెడ్డి నగర్ గ్రామాల్లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, హనుమంతరావు, తిరుపతమ్మ, ఎర్రయ్య, ఏడుకొండలు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు, నిడమానూరు , చదలవాడ, కనపర్తి, ఒమ్మెవరం, మట్టిగుంట, ఈదుమూడి గ్రామాల్లో సిఐటియు ఆద్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పుగుండూరు బస్టాండ్ సెంటరులో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి బాబు, సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్, జిల్లా నాయకులు జె.జయంతిబాబు, ఎన్.రామారావు, పాలపర్తి బాబు, కందుల చిరంజీవి, అంకమ్మ, అన్నవరపు చిరంజీవి ,స్టాలిన్ ఎ. వెంకటసుబ్బయ్య, పసపులేటి ఆంజనేయులు, కొమ్మూరి లక్ష్మయ్య, కాకాని సుబ్బారావు, భవణ నిర్మాణ కార్మికులు, మెకానిక్ వర్కర్లు , పంచాయతీ కార్మికులు ఆటో వర్కర్లు తదితరులు పాల్గొన్నారు .

కొత్తపట్నంలో జెండా ఎగుర వేస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్ : మేడే సందర్భంగా స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు ఆవిష్కరించాడు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు శేషయ్య, యుటిఎఫ్ సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, జిల్లా కార్యదర్శి ప్రభాకరరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండపిలో ఆటోలతో ర్యాలీ

టంగుటూరులో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

మద్దిపాడులో జెండా ఆవిష్కరిస్తున్న కాలం సుబ్బారావు

నాగులుప్పలపాడులో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

హనుమంతునిపాడులో..

వెలిగండ్లలో..

కొనకనమిట్లలో..

దర్శిలో..

వాడవాడలా అరుణపతాక రెపరెపలు

ఘనంగా మేడే.. పలుచోట్ల ర్యాలీలు

కనిగిరి: మేడేను పురస్కరించుకుని కనిగిరి పట్టణంలో సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు ఆధ్వర్యంలో కార్మిక శ్రేణులు గురువారం భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ సుందరయ్య భవనం నుంచి సుగుణావతమ్మ హాస్పిటల్ మేడే వేడుకలలో సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రఫియా, జి తిరుపతయ్య, అంగన్వాడి నాయకురాలు నారాయణమ్మ, రైతు సంఘం నాయకుడు తులసిరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి బి జేసురత్నం, బిల్డింగ్ వర్కర్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో..

కనిగిరి పట్టణంలోనీ యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.రమణారెడ్డి అధ్యక్షతన మేడే వేడుకలు గురువారం జరిగాయి. సీనియర్ నాయకులు వి.మాలకొండారెడ్డి యుటిఎఫ్ జండా ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు మీగడ వేంకటేశ్వరా రెడ్డి మాట్లాడుతూ 1886న అమెరికాలోని షికాగోలో కార్మికుల బలిదానాల కారణంగా మే డే జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె.కృష్ణ మూర్తి, డి.రాము, షేక్ ఖాజా రహంతుల్లా, నాయకులు నర సింహం, బ్రహ్మయ్య, మల్లికార్జున్, బాలకృష్ణ, ఋష్యేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దర్శి: కార్మిక హక్కుల కోసం ఎర్రజెండా పోరాడుతుందని కంకణాల ఆంజనేయులు అన్నారు. దర్శిలో శ్రీనివాస ధియేటర్ వద్ద సిఐటియు నిర్వహించిన సభకి ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. అమెరికాలోని షికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం ఆనాడు పోరాడి, కార్మికులు ప్రాణ త్యాగం చేసి సాధిస్తే బిజెపి మోదీ ప్రభుత్వం వచ్చి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక, కార్పోరేట్లుకు అనుకూలంగా 4 కోడ్ బిల్లుల అమలు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుందని 8 గంటల పని విధానం పోతుందని తెలిపారు. సిఐటియు మేడే ప్రదర్శన డప్పుల దరువులతో, కార్మిక గీతాలతో మహిళలు, కార్మికులు ఉత్సాహంగా నినాదించారు. దర్శి పొదిలి రోడ్డు ఎల్ఐసి ఆఫీసు వద్ద ఎల్ఐసి ఏజెంట్ల అజెండాను షేక్.కాలేభాషా, ఆటో వర్కర్స్ జెండాని ఇత్తడి కోటయ్య, అంకాల నాగయ్య, గడియారం స్థంభం వద్ద సిఐటియు అజెండాని అలూరి ఇస్సాయిల్, సిఐటియు ఆఫీసు వద్ద ఆశా, అంగన్వాడీల జెండాని జాలా సుశీలా, రత్నకుమారి, సిపిఎం ఆఫీసు వద్ద కెవి.పిచ్చయ్య, రాగిపిండి రామ్కోటిరెడ్డి, పోట్లూరి పుల్లయ్య, ఎన్జి రంగా, అగ్రికలర్స్ ఆఫీసు వద్ద ఎన్వి.రామ్మోహన్‌రావు, సంఘాల జెండాలను ఆవిష్కరించారు.

పామూరు: పామూరులో సిఐటియు అనుబంధ సంఘాల జెండా ఆవిష్కరణలు, ర్యాలీ డప్పులతో, కార్మికులు ఆనందోత్సవాలతో జరిపారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను నెల్లూరు రోడ్డులోని ఆటో స్టాండ్ కార్మికులు కేకును స్టాండ్ నాయకులు షేక్ శుద్ధ సయ్యద్ హనీఫ్, ఖాదర్బాషా కట్ చేసి మిఠాయిలు పంచారు. సివిల్ సప్లై కార్మికులు జండా ఆవిష్కరణ బి.శ్రీను, ఎం.శ్రీను ఆవిష్కరించారు. కార్మికులకు స్వీట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఆర్టీసీ పోస్టర్స్ యూనియన్ కార్మికుల జెండాను ఎస్.పిచ్చిరెడ్డి ఆవిష్కరించారు. మంచినీరు ప్యాకెట్లు అందజేశారు. మేడే కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కుల, కాలరాస్తుందని, పారిశ్రామికులకు పెట్టుబడిదారు లకు కార్మికులు ఎట్టి బానిసలుగా మార్చే కార్మిక కోడ్స్ తెస్తుందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ మే నెల20వ తేదీన జరగబోయే సార్వ త్రిక సమ్మెను మేడే స్ఫూర్తితో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ నాయకులు నారాయణ, ప్రతాప్, మురళి, రాజ్యం, రజియా, రాజ్యలక్ష్మి, ప్రకాశం పాల్గొన్నారు.

పొదిలి: కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్సను రద్దుచే

పొదిలిలో..

పామూరులో..

యాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ అన్నారు. పొదిలిలో పలుచోట్ల కార్మికులు జెండా ఆవిష్కరణలు చేశారు. చిన్న బస్టాండ్ నుండి పెద్ద బస్టాండ్ వరకు ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్. జిల్లా అధ్యక్షులు యస్.కె.అబ్దుల్ హై, జిల్లా కార్యదర్శి పి.బాల వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక నాయకులు గొనే శ్రీను, తోట శ్రీనివాసులు, సిఐటియు పొదిలి మండల కార్యదర్శి బి.కోటేశ్వరావు, నాయకులు వి.ప్రభుదాసు, డి.సుబ్బయ్య, కె.వి.నరసింహం, కె.వెంకటయ్య, కె.ప్రసాద్, యస్.కె.మస్థాన్వలి, డి.పాపారావు, యుద్దం శ్రీను, హనుమంతారెడ్డి, యస్.కె.సుభాని, శ్రీను, సుబ్బారావు, యస్.కె.జిలాని, వెంకటేష్, యం.శోభ, వి.వినోద్, రమణయ్య, గురవయ్య, చెన్నయ్య, యం.సురేష్, ఇ.శ్రీను, యస్.వెంకటేశ్వర్లు, జి.రాంబాబు, వి.దాసు, రామచంద్రారెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.

పీసీపల్లి: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా పిసిపల్లెలో సిఐటియు జెండాను వ్యవసాయ కార్మిక సంఘం మరియు రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు బడుగు జనార్ధన్, వై.బ్రహ్మయ్యలు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జీ.స్టీఫెన్, ప్రభాకర్, ఆశీర్వాదం, చెంచు ఓబుల రెడ్డి, కె.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: హరించకపోతున్నటువంటి కార్మిక హక్కుల కోసం, నాలుగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యమై పోరాడాలని సిఐటియు మండల కార్యదర్శి చింతకుంట్ల ఏసు పిలుపునిచ్చారు. హనుమంతునిపాడు మండల కేంద్రంలో కార్మిక వర్గ పతాకం సిఐటియు జెండాను మేడే సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, నారాయణ, బాలచందు, గ్రామీణ ఉపాధి కార్మికులు యేసు, దానేలు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించి దోపిడీ రహిత సమాజాన్ని నిర్మిద్దామని సిపిఎం ప్రాంతీయ కమిటీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. హనుమంతునిపాడు మండల కేంద్రంలో మేడేను పురస్కరించుకొని పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం అండ్రా వినయ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెసి రామయ్య, జి.రాములు పాల్గొన్నారు.

మర్రిపూడి: అసంఘటితరంగ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం రూపొందించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మర్రిపూడి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటరులో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యం.పరిశుద్ధం, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సయ్య, రోశయ్య, మోషే, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు చేరెడ్డి శ్రీను, శ్రీనివాసుల రెడ్డి, శ్రీనులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: కొనకనమిట్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు ఆరికట్ల శ్రీనివాసులు, పి.బాలనరసయ్యలు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మాజీ ఎంపిటిసి మిట్నాల పెద్దన్న, అంగన్‌వాడి కార్యకర్తలు నిశినం రాణి, పత్రా విజయకుమారి, పి.సునీత, నాగమణి, కవిత, ఎల్లమ్మ, భవన కార్మికులు ఎన్.రమేష్, పి.గిరి, విఓఎలు కె.ప్రసాద్, బాలకోటయ్య, లింగోజిలు పాల్గొన్నారు. ఏఐటియూసి ఆధ్వర్యంలో కొనకనమిట్ల గుజ్జుల ఎలమందరెడ్డి స్మారక భవనం వద్దా జెండాను కె.కోటేశ్వరావు గురువారం ఆవిష్కరించారు.

దొనకొండ: దొనకొండలో సీఐటియు నాయకులు కుందుర్తి చిన్న నర్సింహులు చిరుపల్లి అంజయ్య బస్టాండ్ సెంటర్‌లో మేడే జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో కర్నా హనుమయ్య, పి.ఆదాం, బాలకోటయ్య, కొండ ఏసుదాసు, ఇశ్రాయేలు, లూకయ్య, కొయ్య దావీదు, బోడయ్య, ఉదయ్‌కుమార్, బాలరాజు, సంతోష్‌కుమార్, ఎర్రగుంట్ల ప్రభాకర్, చిరుపల్లి పెద్దయ్య, అంజిబాబు, ఇప్పర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కురిచేడు: కురిచేడులో కమ్మిలి అశోక్ కుమార్, సీనియర్ మేస్త్రి పెనుగొండ సుబ్బారెడ్డి, షేక్ గౌసియా జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో కురిచేడు సెక్టార్ నాయకులు షేక్ ఫాతిమా పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి పి.హెచ్.సి సెంటర్ వరకు కొనసాగించారు. దర్శి నియోజకవర్గ సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుంజా ఫణింద్ర కుమార్, కురంగి అయ్యప్ప, కంభంపాటి జడ్సన్, నుసుం వెలుగొండారెడ్డి, బండి మస్తాన్, గురువారెడ్డి, షేక్ మస్తాన్, మరియదాసు, పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె. ఏసమ్మ, వై లక్ష్మయ్య, బి.సి.హెచ్. నాసరయ్య, ఆశా వర్కర్స్ నాయకులు అంజలి, నాగలక్ష్మీ, అంగన్‌వాడీ నాయకులు రంగమ్మ, ప్రభావతి, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల నాయకులు ముంతాజ్ బేగం, వెంకట రమణ పాల్గొన్నారు.

సిఎస్ పురంరూరల్ : సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రఫియా, జి.తిరుపతయ్య, అంగన్వాడి నాయకురాలు నారాయణమ్మ, రైతు సంఘం నాయకుడు తులసిరావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి బిజేసురత్నం, బిల్డింగ్ వర్కర్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరు: తాళ్లూరులో మేడే సందర్భంగా సిఐటియు జెండాను కార్మికులు గురువారం ఎగరవేశారు. పంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్స్ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోడిపాటి హనుమంతరావు, సిఐటియు నాయకులు పూనూరి రామారావు, అనుపత్రి లక్ష్మయ్య, అనుపత్తి బుజ్జి, ఆశ నాయకురాలు అనపర్తి సుసన్న, బాబు, సాల్మన్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: యర్రగొండపాలెంలో సీపీఎం, సిఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఎం కార్యాలయం నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధానమైన నాలుగు సెంటర్లలో సిఐటియూ, సిపిఎం జెండాలను ఎగురవేశారు. ఈ సంధర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి డికెఎం రఫి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అనేకమంది అమరవీరుల ప్రాణాల బలిదానంతో పని గంటలు సాధించుకున్న దినం మే డే అని అన్నారు. అంత కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను నేడు బిజెపి హరిస్తుందని అన్నారు. ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ఐక్యతతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇన్‌చార్జి మండల కార్యదదర్శి భూమని వెంకటేశం, ఆశా కార్యకర్త రమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు మల్లేశ్వరి, అంజి, బాల కాశయ్య, యోగమ్మ, ప్రతాప్‌రెడ్డి, కే గాలయ్య, శ్రీను, ఎన్ రాజు, రామాంజనేయులు, చంటి బాలయ్య ఏసులు, పుల్లయ్య, దస్తగిరి, కోటేశ్వరరావు, ఎల్లయ్య, డాక్టర్ షేక్ వలి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో..

కురిచేడులో..

మర్రిపూడిలో..

యర్రగొండపాలెంలో..

పోరాటాలకు స్ఫూర్తి 'ఎర్రజెండా'

సిఐటియు జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య

మార్కాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మార్కాపురం

త్యాగాలకు నిలయం, పోరాటాలకు స్ఫూర్తి... ఎర్ర జెండా మాత్రమేనని సిఐటియు జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య పేర్కొన్నారు. గురువారం మార్కాపురం పట్టణంలో మేడే వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా సోమయ్య పాల్గొని మాట్లాడారు. ఎనిమిది గంటల పని విధానం, పిఎఫ్, ఈఎస్ఐ, సమ్మె హక్కు, పని భద్రత తదితర చట్టాలు మేడే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత పాలక ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ, కార్పొరేట్లు, యజమానులకు అనుకూలంగా చట్టాలను మార్పులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేడే వేడుకలలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు జి శ్రీనివాసులు, కె.నాయక్, యూనియన్ నాయకులు జి.సుబ్బారెడ్డి, షేక్ బాష, సాంబశివ, రామయ్య, అన్నా రాము, శివ, వై కొండయ్య, జి చెన్నకేశవులు, గొట్టం హరికష్ణ, ఆరేపల్లి రమణ, రాజు, రూబెన్, సుబ్రమణ్యం, షేక్ ఖాజా, షేక్ బుజ్జి, షేక్ బడేషా, షేక్ నన్నేషా, షేక్ కరీముల్లాలు ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు కె.సుబ్బరాయుడు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ జవ్వాజి రాజు, రజక కార్మిక సంఘం జిల్లా నాయకులు పొదిలి మల్లికార్జున, సిఐటియు పట్టణ నాయకులు షేక్ నన్నేషా, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గుంటూరు కొండయ్య, ఏనుగుల సురేష్ కుమార్ తదితరులు మేడే కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో గడియారం స్తంభం సెంటరులో ఎర్రజెండాను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి శ్రీరాములు ఎగురవేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, పి.జయరామిరెడ్డి, యు.వెంకటరావు, వి.శ్రీనివాసులు, ఆర్‌పి నాసరయ్య, నళినీకాంత్, ఖాశింపీరా. ఎం.శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

గిద్దలూరులో మాట్లాడుతున్న బాలకోటయ్య

గిద్దలూరు రూరల్: గిద్దలూరు పట్టణం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సిఐటియు జిల్లా నాయకులు వి బాలకోటయ్య జెండా ఆవిష్కరించారు. టి.ఆవులయ్య అధ్యక్షతన సిఐటీయు జెండాలు ఆవిష్కరించి మేడే సభలు నిర్వహించారు. ఈ సభల్లో సిఐటియు జిల్లా నాయకులు వి బాలకోటయ్య పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల , ప్రజల హక్కులను హరించివేస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్ జయచంద్రారెడ్డి, వి.వెంకటేశ్వర్లు, ఎ మున్నా, జి.ఇశ్రాంతమ్మ, రాజమణి, జి.ఆనందరావు పాల్గొన్నారు.

'దాచూరి' స్మారకోపన్యాస సభకు తరలి రావాలి

ప్రజాశక్తి-దర్శి

యుటిఎఫ్ నిర్మాత, ఎస్ఎఫ్ఐ జాతీయ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా దర్శి డివిజన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా యుటిఎఫ్ శాఖ పక్షాన స్మారకోపన్యాస సభను నిర్వహిస్తున్నామని, జిల్లా కార్యదర్శులు మీనిగ శ్రీను, టి.రాజశేఖర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజూ శ్రీనివాసరావు, అధ్యక్షులు, నక్కా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ వస్తున్నారని తెలిపారు. గడియార స్తభం వద్ద గల పిజిఎన్ కాంప్లెక్స్‌లో స్మారకోపన్యాస సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ప్రధాకార్యదర్శి పి.ఖాసిం, కోశాధికారి కె.రామారావు, గౌరవ అధ్యక్షులు ఎం.యలమందారెడ్డి, కార్యదర్శి విజయ్‌భాస్కర్, కె.రోశయ్య, రామాంజనేయులు, వీరాంజనేయులు, సీనియర్ బాధ్యులు వి.రామిరెడ్డి, ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొదిలి: ఉపాధ్యాయ ఉద్యమ నేత కామ్రేడ్ దాచురి రామిరెడ్డి వర్ధంతి కార్యక్రమంను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.బాల వెంకటేశ్వర్లు, పొదిలి మండలం యుటిఎఫ్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు స్థానిక యుటిఎఫ్ ఆఫీస్‌లో రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తారని తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యూటీఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యానారాయణ రెడ్డి, ఈ వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో కోరారు.

విద్యార్థిని అభినంస్తున్న దృశ్యం

క్రీడాపోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-దర్శి

శ్రీచైతన్య స్కూల్ వ్యవస్థాపకులు బిఎస్.రావు జ్ఞాపకార్థకంగా విజయవాడలో జరిగిన ఆటల పోటీల్లో దర్శికి చెందిన వై.జెస్సిక సత్తాచాటారు. జెస్సికను ప్రిన్సిపల్ ఉదయశ్రీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉదయశ్రీ, ఎజిఎం అంజయ్య, ఆర్ఐ అనిల్, కో ఆర్డినేటర్ వీరాంజనేయులు, వైస్‌ప్రిన్సిపల్ ఖాదర్‌బాషా, డీన్ రామచంద్ర, ఒంగోలు జోన్ పిఇటి ఇన్‌చార్జి రామారావు, ఉపాధ్యాయులు పాల్గొని వై.జెస్సికను అభినందించారు.

గ్రంథాలయంలో పుస్తక పఠనం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వేసవి సెలవుల్లో గ్రంథాలయంలో నిర్వహించే వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకుడు ప్రసాదు తెలిపారు. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా ఉప్పుగుండూరు శాఖా గ్రంథాలయంలో విద్యార్థుల చేత గురువారం పుస్తకపఠనం చేయించారు. ఈ సందర్భంగా యోగ మాస్టారు శంకరరావు నీతి కథల్లో భాగంగా కాకి తెలివితేటలతో తన గుడ్లను పాము బారి నుంచి ఎలా కాపాడుకుందో వివరించారు.

వధూవరులకు బూచేపల్లి ఆశీర్వాదం

ప్రజాశక్తి-దర్శి

దర్శి పట్టణంలోని పిటిఎస్ కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి మండలంలోని బసిరెడ్డిపల్లి మాజీసర్పంచి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు చింతలపూడి శ్రీనివాసరెడ్డి, సుబ్బలక్ష్మమ్మ కుమార్తె డాక్టర్ స్వప్న మల్లిక జగదీశ్వర్‌రెడ్డి నిశ్చయ తాంబూల వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న రామచంద్ర యాదవ్

కొండయ్య కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం చాకిరాలకు చెందిన రావులపల్లి కొండయ్య ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందగా బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ గురువారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.50 వేల ఆర్థిక సాయాన్ని బీసీవై పార్టీ టీం ద్వారా సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎస్.నరేంద్ర బాబు, గండు కొండయ్య, మరి సన్నే, గొల్ల మాల్యాద్రి, రామకృష్ణ, దాసరి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్నదానం

ప్రజాశక్తి-పొదిలి: మేడే సందర్భంగా పంచాయతీ కార్మికులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.ఎల్.ఎన్. నారాయణరెడ్డి అన్నదానాన్ని ప్రారంభించారు.

దొనకొండ తహశీల్దార్‌గా శ్రావణ్ కుమార్

ప్రజాశక్తి-దొనకొండ

శ్రావణ్ కుమార్

దొనకొండ ఇన్‌చార్జి తహశీల్దార్‌గా దర్శి మండల తహ శీల్దార్ ఎం శ్రావణ్‌కుమార్‌కు ఉన్నతాధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు గురువారం ఆ యన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తహశీల్ధార్‌కు పూలమాలు, శాలవాలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేస్తానని ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

చీమకుర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమణయ్య

ప్రజాశక్తి - చీమకుర్తి

వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా ధనేకుల రమణయ్య, ఎస్. అంజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో వాకర్స్ అసోసియేషన్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎస్‌కె.ఖాదర్ వలీ, జి.శ్రీనివాసరావు, పి.నారాయణ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎసెకె. బుడిసా, చంద్రమౌళి, ఎస్‌కె. షరీఫ్, కోశాధికారిగా గోగినేని గంగాధర్, గౌరవ సలహాదారులుగా ఎస్.కె సుభానిని ఎన్నుకొన్నారు. అనంతరం నూతన కార్యవర్గం చేత వెల్లంపల్లి రంగారావు ప్రమాణ స్వీకారం చేయించారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-తాళ్లూరు

మండలంలోని తాళ్ళూరు, కొర్రపాటివారిపాలెం, మల్కాపురం గ్రామాల్లో నిర్వహించిన మట్టి నమూనాల సేకరణపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నమూనాలను సేకరించే విధానంపై సిబ్బంది, రైతులకు వ్యవసాయశాఖ అధికారి బి.ప్రసాదరావు గురువారం అవగాహన కల్పించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-దర్శి

లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో లంకోజనపల్లిలో ప్రమాదంలో మృతి చెందిన సారమ్మ కుటుంబ సభ్యులకు రూ.11 వేలు ఆర్థిక సాయం అందజేశారు. దాతలు డాక్టర్ మేడికొండ మల్లారెడ్డి, డాక్టర్ సద్దితేజస్విని, శివారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లయన్ బిజ్జం.నాగార్జునరెడ్డి, లయన్ యనుముల నర్సారెడ్డి, లయన్ చింతా.తిరుపతిరెడ్డి, సీనియర్ లయన్ బూదాటి ఆంజనేయులు, లయన్ చేరెడ్డి ఇక్కారెడ్డి, లయన్ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్‌పర్సన్‌లకు క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ తమ్మవరపు ఫణిబాబు, క్లబ్ సభ్యులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, సిరి చాపల ఖాసీం సాహెబ్, జె.సుశీల, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు అందజేస్తున్న దృశ్యం

సుందరయ్య భవన్‌కు కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-దర్శి

స్థానిక సుందరయ్య భవన్‌కు ప్రముఖవ్యాపార వేత్త, ఎస్‌టిఆర్ మార్కెటింగ్ అధినేత సానికొమ్ము తిరపతిరెడ్డి 10 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య పేద ప్రజల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం సుందరయ్య భవనం పని చేయడం జరుగుతుందన్నారు. మా అమ్మ సానికొమ్ము వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం ఈ కుర్చీలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాండవ రంగారావు, కంకణాల ఆంజనేయులు, ఎల్ఐసి యూనియన్ రాష్ట్ర నాయకులు రాగిపిండి రామ్‌కోటిరెడ్డి, సందు వెంకటేశ్వరరావు, పుల్లయ్య, తాండవ లక్ష్మీ, కెవి.పిచ్చయ్య, ఉప్పు మోహనరావు, షేక్ కాలేభాషా పాల్గొన్నారు.

కారు డ్రైవింగ్ శిక్షణను ప్రారంభిస్తున్న దృశ్యం

డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-దొనకొండ

ఆర్సీఎం సంస్థకు చెందిన ప్రకాశం జిల్లా సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ శౌరి నేతృత్వంలో మండలంలోని గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణకు గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఫాదర్ శౌరీ మాట్లాడుతూ ప్రస్తుతం 20 మంది యువతకు ఉచితంగా నెల రోజుల పాటు కారు శిక్షణ అందించి లైసెన్స్ సహితం అందించటం జరుగుతుందన్నారు. యువకులు కారు డ్రైవింగ్ శిక్షణ సమయంలో నిర్లక్ష్యం వహించకుండా పట్టుదలతో నేర్చుకొని ఉపాధి అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్సీఎం చర్చి ఫాదర్ గుడిపల్లి థామస్, పలువురు యువకులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిపై మరింత దృష్టి

- తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా
- అధికారులకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ఆదేశం

ప్రజలతో మాట్లాడుతున్న కృష్ణబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజల ఆకాంక్షలు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివద్ధి చేయడంపై అన్ని శాఖలు మరింత దష్టి పెట్టాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇన్‌ఛార్జ్ అధికారి ఎంటి.కృష్ణబాబు పిలుపునిచ్చారు. గురువారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభి వృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలవు తున్న తీరు, వాటి పురోగతిపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. ఆయా శాఖల వారీగా సాధించిన పురోగతిని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సామాజిక పెన్షన్ లు - వికలాంగ పెన్షన్ ల వెరిఫికేషన్, దీపం 2, సోలార్ విద్యుత్, రక్షిత మంచినీటి సరఫరా వేసవిలో ఎదురయ్యే సవాళ్లు - పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, పి-4 అమలు, మీ కోసం అర్జీలు రీ ఓపెన్ కేసుల ఆడిట్, రీ సర్వే-పైలెట్, ఫేజ్ -2 పురోగతి, హౌసింగ్, ఉపాధి హామీ పథకాల పై సమావేశంలో ప్రధానంగా ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఎంటి కృష్ణ బాబు మాట్లాడుతూ వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేయడంతో పాటు నీటి నాణ్యత కూడా ముఖ్యమని తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టరు సహదిత్ వెంకట త్రివినాగ్, సిపిఒ డి. వెంకటేశ్వర్లు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజల ఆదాయం పెంపుదలపై దృష్టి

మద్దిపాడు: ప్రతి జిల్లా మంచి స్థాయిలో డెవలప్ చెందాలని, అదేవిధంగా ప్రజల ఆదాయం పెరిగే వాటిపై సిఎం చంద్రబాబు నాయుడు దృష్టి సారించారని స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇన్‌ఛార్జి, సీనియర్ ఐఎఎస్ అధికారి ఎం.టి.కష్ణబాబు అన్నారు. మండలంలో పలు ప్రాంతాలలో గురువారం ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో లైవ్ స్టాక్, మైనింగ్, ఆక్వాకల్చర్ రంగాలలో ఏమేమి అవకాశాలు ఉన్నాయో తెలుసుకొని రాబోయే రోజులు మనం ఏ విధంగా డెవలప్ చేయగలం, ఎంప్లాయిమెంట్‌ని ఎలా క్రియేట్ చేయగలం, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. జిల్లా అభివద్ధికి జిల్లా కలెక్టర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేసి జిల్లాని మంచి స్థాయిలో ఉండేలా చూడాలని చెప్పారు.

గ్రానైట్ ఫ్యాక్టరీ పరిశీలన

ముందుగా ఇండస్ట్రియల్ ఏరియా గ్రోత్ సెంటర్లోని అంజలి గ్రానైట్ ఫ్యాక్టరీని సందర్శించారు. గ్రానైట్ కటింగ్ మిషన్‌ను, గ్రానైట్ స్లాబులను పరిశీలించారు. ప్రస్తుతం ఈ రంగం ఎలా ఉందో అని ఫ్యాక్టరీ యజమానులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

అనంతరం మద్దిపాడు ప్రాథమిక వైద్య శాలను సందర్శించారు. వైద్యులను, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మత్స్యకారులతో భేటీ

స్పెషల్ చీఫ్ సెక్రటరీ కష్ణబాబు మల్లవరంలో గల గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ మత్స్యకారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్అన్సారియా, ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, డిఆర్‌డిఎ పీడీ నారాయణ, జడ్పీ సీఈఓ చిరంజీవి, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ బాల శంకర్రావు, రాష్ట్ర టిడిపి సెక్రెటరీ అడక స్వాములు, మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత 'దాచూరి'

నేడు రామిరెడ్డి 9వ వర్ధంతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆయన ఉపాధ్యాయ ఉద్యమ కెరటం.. ఉపాధ్యాయ-ఉద్యోగుల ఉద్యమానికి బాసట.. ఆయనే 'యుటిఎఫ్' (యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్) వ్యవస్థాపకులు 'దాచూరి రామిరెడ్డి'.. భారతదేశంలో ఉపాధ్యాయ ఉద్యమంలోనూ ఆయన ఒకరు. కామ్రేడ్ దాచూరి 'ఉపాధ్యాయునిగా' ఐక్యోపాధ్యాయ ఉద్యమ నేతగానే కాదు 'శాసన మండలి సభ్యుని'గా ప్రజల పక్షాన 'ప్రజాగళం' వినిపించారు.

దాచూరి రామిరెడ్డి ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం పాకలలో 1938వ సంవత్సరం, జనవరి 15న జన్మించారు. విద్యాభ్యాసం పూర్తయిన అనంతరం ఆయన నెల్లూరు జిల్లా రావూరు పంచాయతీ సమితి 'మద్దెలమడుగు' గ్రామంలో 1958లో ఉపాధ్యాయ వత్తిలోకి అడుగు పెట్టారు. ఉపాధ్యాయునిగా భాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఉపాధ్యాయ వత్తితో పాటు ఉపాధ్యాయ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. 1959లో రాపూరి సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శిగా ఉద్యమ జీవితం ప్రారంభించారు. 1960 నుంచి 1968 వరకు నెల్లూరు జిల్లా కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. ప్రకాశం జిల్లా ఏర్పడిన అనంతరం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాధ్యతలు చేపట్టారు. చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలతో ఉద్యమాన్ని నిర్మించాలనే ధ్యేయంతో అప్పారి వెంకటస్వామి, నాదెళ్ల సీతారామాచారి, సూర్య నారాయణరాజు వంటి ఉపాధ్యాయ ఉద్యమ నేతలతో అడుగులు కదిపి 1974 ఆగస్టు 10న 'ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్' ఏర్పాటులో కీలక భూమిక పోషించారు.

ఉపాధ్యాయ ఉద్యమ నేతగా..

యుటిఎఫ్ ఆవిర్భావం నుంచి ఆయన రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. అనంతరం 1981 నుంచి 2000 నడుమ రాష్ట్ర అధ్యక్షునిగా సేవలనందించారు. సమరశీల పోరాటాలు నడపడంలో ఆయనకు ఆయనే సాటి. ఒక్కరోజు సమ్మెతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావును ఒప్పించి 'రీగ్రూపింగ్ స్కేల్స్'పై ఆధారపడిన 'ఆటోమాటిక్ అడ్వాన్మెంట్ స్కేల్' తేవటంలో ఆయన దూరదష్టి, నాయకత్వ లక్షణం, పోరాటపటిమతో పాటుగా సమయస్ఫూర్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

ఆదర్శవంతమైన జీవితం..

నిరాడంబరత, నిజాయతీ, ఆదర్శవంతం కలగలిసిన జీవనశైలి ఆయనది. 16 ఏళ్ల ఉద్యోగ సర్వీసును వదిలి యుటిఎఫ్ పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారు. 1982లో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతూ 'తూర్పు రాయలసీమ నియోజకవర్గం' నుంచి శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ)గా గెలుపొందారు. 2007లో మరోసారి ఎమ్మెల్సీగా విజయం సాధించారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ గా సహచర ఎమ్మెల్సీలను సమన్వయం చేసుకుని 'శాసనమండలి' కే ఆదర్శ వంతమైన "పిడిఎఫ్ బందం'గా చెరిగిపోని ముద్ర వేసుకున్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఆయా సంఘాలు చేపట్టే పోరాటాలను శాసనమండలి వేదికపై ప్రతిబింబించేవారు. ఎక్కడికి వెళ్లినా, వచ్చినా (ఎంఎల్‌సి హెూదాలో) ఆర్‌టిసి బస్సు, లేదా రైళ్లలో ప్రయాణించేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ ప్రభుత్వం 'శాసన మండలి సభ్యులకు' మంజూరు చేసిన కోట్ల రూపాయల విలువైన ప్లాట్‌ను తణప్రాయంగా నిరాకరించారు. ఎక్కడకెళ్లినా కార్యకర్తల ఇళ్లలోనే బస చేసేవారు. వారి కుటుంబ సభ్యులతో కలిసిపోయేవారు. ఆయన బంధువులకు చెందిన 'అనసూయమ్మ' (టీచర్)ను వివాహమాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారు. ఆయన అనారోగ్యంతో 2016 మే 2 న మరణించారు. దాచూరి రామిరెడ్డి సేవల స్ఫూర్తితో 'యుటిఎఫ్' ఇతర ప్రజాసంఘాల సమన్వయంతో ఒంగోలులో 'దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం' పేరున ప్రతి రెండు నెలలకోసారి 'ఉచిత వైద్యశిబిరం' నిర్వహిస్తున్నారు. దాచూరి ఉద్యమ బాటలో నడిచినప్పుడే ఆయనకు ఘన నివాళిగా యుటిఎఫ్ నాయకత్వం ప్రకటించింది.

పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే, కమిషనర్

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నగరంలోని 47వ డివిజన్‌లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉండటమే లక్ష్యం

మంత్రి డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పేదలకు అండగా ఉండటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ సచివాలయ వాలంటీర్ల వయోవద్ధుల శాఖా మంత్రి డాక్టర్‌డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం నాడు శింగరాయ కొండ మండలం ఊళ్ల పాలెం గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, నూతలపాటి ముసలయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేసి ఆ తర్వాత గ్రామంలో దేవలంపల్లిపాలెం బేసిన్ పల్లిపాలెం బావి వద్ద పల్లిపాలెంలో ఇంటింటికీ వెళ్లి పంపిణీ పింఛన్లు చేశారు. కార్యక్రమంలో డిపిఓ గొట్టిపాటి వెంకటనాయుడు, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మీనాయక్, ఎండిఓ డి.జయమణి, తహశీల్దార్ టి.రవి, ఏటీఎం ఎం.భాగ్యలక్ష్మి, ఏపీఓ సుభాషిని, పంచాయతీ కార్యదర్శి ఆర్.సైదులు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ రమేష్, రిటైర్డ్ పంచాయతీరాజ్ ఏఇ కోటా శ్రీహరి, ట్రాన్స్కో ఏఇ సాంబశివరావు, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.